ఆదాయవ్యయములు

గతవత్సరపు నిలవరూ ౧౦౫౪-౩-౧౦ తోసహా ఆదాయము మొత్తము రూ॥ ౩౦౪౫-౦-౫ వ్యయము మొత్తము రూ ౪౯౧౩-౫-౩.

ప్రచారము

నివేదికా కాలమున శ్రీముఖ సం॥ వైశాఖమాసాంతమువరకు శ్రీయుత వేంకటరామయ్యగారు కడు అభిమానముతోను, త్యాగబుద్ధితోను, నిరుపమానముగు సేవ గావించిరి కాని అనివార్యములగు నిర్బంధములవలన తరువాత వారి నుద్యోగము మానుకొనవలసివచ్చినది. కొంతకాలము శ్రీయుత నారాయణాచారిగారు నిజామాబాదుజిల్లాలో మాత్రము ప్రచారము సల్పిరి. తరువాత మంత్రిప్రెగడ వేంకటేశ్వరరావుగారు ప్రచారకులుగా పనిచేయుచున్నారు. వీరిసేవయు ప్రశంసార్హముగనున్నదని సంతోషముగా దెల్పుచున్నాము. ఆర్థికస్థితులదోషమున వీరు మొదటివారికంటె తక్కువప్రతిఫలముపైన పనిచేసి త్యాగమును ప్రకటించియున్నారు.

మహాసభాతీర్మానముల అమలు

ప్రకటించుటకువీలులేని పలుకారణములవలన, నివేదికాకాలమున చెప్పదగిన పనిచేయుటసంభవించకపోయినను, చేసినపనియొక్క వివరములు కొన్ని సూక్ష్మముగ నీయబడుచున్నవి.

స్త్రీల యున్నతవిద్య (తీ॥ ౫)

ఈవిషయమున ప్రశస్తమగుపని జరిగినదని చెప్పుకొనవలసియున్నది నివేదికాకాలమున నగరమునందలి బాలికల ఉన్నతపాఠశాలయొక్క కమిటీవారు మూడవఫారముదనుక దెచ్చినతర్వాత ప్రభుత్వముపముకలన ఎత్తివేయగా కేంద్రసంఘమువారు అపాఠశాలనుతీసికొని దానిని సంపూర్ణమగు ఉన్నతపాఠశాలగా జేసిరి ఈపాఠశాలయందు మాతృభాషయగు నాంధ్రముద్వారా వివిధవిషయములు బోధింపబడుచు మెట్రిక్యులేషను పరీక్షయందు ప్రతివత్సరము బాలికలుత్తీర్ణులగుచున్నారు. ఈవత్సరమునకాశాల ప్రథమవత్సరతరగతి గూడ నేర్పరుపబడినది. ఇందునకు ప్రాత్సాహకరలు శ్రీయుత నామపల్లి గౌరీశంకరవర్మగారయి యున్నారు. నివేదికాకాలమునసే కేంద్రసంఘమువారు దీనియాజమాన్యముకొరకు ప్రత్యేక కమిటీయొకటి స్థాపించిన్నారు. ఆకమిటీకి విఖ్యాతాంధ్రమహాశయులగు శ్రీ రాజాబహాదర్ వేంకటరామారెడ్డి ఓ. బి. ఇ. గారు అధ్యక్షులు. ఈసంస్థనివేదికలు వేరుగాముద్రితమైయున్నవి. ఈసంస్థలన ఆంధ్రస్త్రీల ఉన్నతవిద్యాలాభముకలిగెనుదనుమ, దేశముయొక్క [illegible] కాంపాలంకముగజేయుచుదనుమ సానకలి [illegible] శ్రీయుత పడకొండనరసింహారావుగారి స్వార్థరహితమగుసేవ అదర్శప్రాయమైయున్నది (కేంద్రసంఘప్రచురములు సం॥ ౧౦, ౧౪, ౧౪)

ఆయుర్వేదవిద్య (తీ॥ ౭)

ఈతీర్మానమనుసరించి ఆయుర్వేదవైద్యులసమావేశములు జరిగినవి. ఆయుర్వేద పండితమండలియొకటి ఏర్పడినది. దీనివివరములు ఒకలఘుపుస్తక రూపమున ప్రకటింపబడినవి (కేంద్రసంఘప్రచురము సం॥ ౧౩)

రైతులకు సదుపాయములు (తీ॥ ౨౧)

ఈవిషయమునను ప్రభుత్వమువారు నివేదికాకాలమున మూడుసంవత్సరములు వరుసగా భూమ్యాదాయము (మాల్గుజారీ)పన్నులో మంచితగ్గింపుచేసి తమదయాపూర్వక భావమును ప్రకటించిరి.

పటేలు పట్వారీల కష్టములు (తీ॥ ౨౯)

ఖమ్మముతాలూకాలోని గ్రామోద్యోగసంఘము పక్షమున మనసోదరులగు శ్రీయుత శేషికంఠి రామారావుగారు ఈ విషయమునప్రకటించిన యుత్తమమగుపుస్తకము "గ్రామోద్యోగులకష్టనివారణములు" అనుదానికి ఉపోద్ఘాతము వ్రాసి కేంద్రసంఘకార్యదర్శి మాల్గుజారీ శాఖాకార్యదర్శులును, ఈ నారథాపులుమనకు టాప్కరుదొరగారిసన్నిధికంపిరి. వారు దాని నుండి గ్రామోద్యోగులకష్టముల భాగుగ తెలిసికొనిరని విశ్వసించుటకు కారణములుకలవు. ఈపుస్తకముయొక్క రచయిత తమసంఘమునకు ఉత్తమసేవయొనర్చిరనుట నిశ్చయము.

మొహతరఫాపన్ను (తీ॥ ౨౩)

ఈయంశము ప్రభుత్వముయొక్క మాల్గుజారీ కార్యదర్శులగు టాప్కరుదొరవారి ధ్యానసాన్నిధ్యమునకు స్ఫుటముగా దేబడినది. వారితీర్మానము ఇంకను తెలుపడలేదు, కనుక దీనిని గూర్చి చర్చించుటకువీలులేదు. న్యాయమగుతీర్మానము వెడలునని యాశింతము.

స్థానిక స్వపరిపాలనము (తీ॥ ౨౫)

నివేదికాకాలమున హైదరాబాదునగరముకొరకు మునిసిపలుశాసనమును మ.ఘ.వ. నిజాము ప్రభువుగారు అంగీకరించి ప్రజలయందు నూతనాశయముల నెలకొల్పిరి. దీనిమూలమున ఎన్నికలపద్ధతి ఏర్పడినది.

తాలూకా, జిల్లా, లోకల్బోర్డుకమిటీలు విశాలపరచుటయు (అనగా అధికారేతరసభ్యాసనులసంఖ్య అధికారసభాసదులసంఖ్యకు ద్విగుణముగా జేయబడుటయును, చక్కని కట్టుదిట్టములతో సభలుజరుగుటయును సమావేశములందలిచర్చలు ప్రజలకు బహిరంగపరచుటకును ఏర్పాటులుజరిగినవి.

ఆంధ్రోన్నత పాఠశాల (తీ॥ ౨౯)

విద్యార్థులందు ఆంధ్రవ్యక్తిత్వమును నెలకొల్పుటకును వీలగునంతవరకు మాతృభాషమూలమున ప్రభుత్వవిద్యావిధానముప్రకారం బోధించుటకును, నగరములో నొక మిడిలు పాఠశాలను ఉద్దేశించి దానిని ప్రబలముగాజేసి క్రమముగా నున్నతపాఠశాలచేయ నిశ్చయింపబడినది. ఈ ధర్మమునకై మంచిమొత్తము వ్యయపరుపబడినది దీనికమిటీయొక్క అధ్యక్షులు శ్రీ. రాజా వేంకటరామారెడ్డిబహదరు, ఓ. బి. ఇ. గారు

ఆంధ్రమహాసభా నియమావళి (తీ॥ ౩౭)

యీతీర్మానముప్రకారము ఉపసంఘమువారు చిత్తునియమావళినిసిద్ధపరచి గోలకొండపత్రికాముఖమున ప్రకటించి ప్రజాభిప్రాయము సంపాదించియున్నారు. అది మహాసభవారియెదుట అంగీకారార్థము పెట్టుటకు సిద్ధముగా జేయబడినది.

పీఠిబడులు

నగరమునపనిచేయుచున్న తెలుగుపీఠిబడులను పక్రమపరచి, ప్రోత్సహించుటకై దేశభక్త వామనరాయకరుగారు సంవత్సరమునకు రూ॥ ౪౨౦లు. తమకుగలవిద్యాభిరుచిత్వముతో నెలకు రూ॥ ౩౫చొప్పున దయచేసిరి దీనిని పట్టణములోని వివిధప్రాంతములందుగల పాఠశాలలకు నెలకురూ॥ ౫ చొప్పున పీఠాదివరకిచ్చినందున, నవిస్తకమమార్గమునకువచ్చి, ప్రభుత్వమువారినుండి ఇమ్దాదు (సహాయద్రవ్యము)పొందగల్గినవి. దేశభక్త వామనరాయకు గారీవిధముగ ఆంధ్రపాఠశాలలకు దివ్యమైన ప్రోత్సాహమొసగిరి. యీవిషయమున అమితముగాకృషిసలిపిన శ్రీయుత బొజ్జం నరసింహులు గారికి సంఘమువారు కృతజ్ఞులు.

లక్ష్మణరాయ పరిశోధకమండలి

నివేదికాకాలమున నీమండలిసభ్యులు ఈక్రిందివారు:—
శ్రీరాజా నాయని వేంకటరంగారావుగారు (అధ్యక్షుడు)
శ్రీయుత ఆదిరాజు వీరభద్రరావుగారు (కార్యదర్శి)
ప్రొఫెసరు ఖండవల్లి హనుమంతరావుగారు ఎం. ఏ.
శ్రీయుత సు. ప్రతాపరెడ్డిగారు బి.ఏ.బి.ఎల్. } సభాసదులు
„ రాజాబహద్దురు పిళ్లెగారు }
„ మా. హనుమంతరావుగారు }

పూర్వప్రతిగాక అనేక లిఖితపుస్తకములను [౫౦] శాసనప్రతిలింపులను సంపాదింపబడెను.

ఇవి పూర్వప్రవాదితోపాటు హైదరాబాదునందలి శ్రీకృష్ణదేవరాయల ఆంధ్రభాషానిలయమున ప్రత్యేకములగు బెంచులఅమరికలో భద్రపరచబడియున్నవి.

శాసనములను సంపుటములరూపమున వెలువరచుటకు నాలుగుగనున్నవి. అది యొక అమూల్యగ్రంథమై ఆంధ్రదేశ, ఆంధ్రభాషాచరిత్రమున కలంకారభూతముగా నేర్పడగలదని మండలివారు విశ్వసించుచున్నారు మండలియాధ్యక్షుల యౌదార్యమును, కార్యదర్శిగారి శ్రద్ధాధిక్యమును మండలిపక్షమున విఖ్యాతపరిశోధకులగు శ్రీశేషాద్రిరమణ కవులొనర్చిన ఉత్తమసేవయు ప్రశంసార్హములు.

లఘు పుస్తకములు

నివేదికాకాలమున (౬) లఘుపుస్తకముల ప్రకటించబడినవి. ప్రభుత్వమువారిఆజ్ఞలుకొన్ని కరపత్రికముల రూపమున అచ్చొత్తింపబడి చవకగావిక్రయింపబడినవి. జనపరిగణనవిశేదికనుసరించి యొకమంచిపుస్తకము తెనుగువ్రాయబడి సిద్ధముగానున్నది. ముద్రణకావలసియున్నది. దీనిని కేంద్రసంఘముకొరకు విశేషశ్రమతోరచించియిచ్చి మా సోదరులగు శ్రీయుత కొమ్మవరపు సుబ్బారావుగారు ప్రశంసనీయులైయున్నారు. ఇదిత్వరలో వెలువడి ౧౦సంవత్సరములవరకు దేశము జ్ఞానవ్యాప్తికి అమితముగ తోడ్పడగలదు.

ఆంధ్ర నిధి

ఆరికట్టీలులుమందగించినవి. వింతోపని జరగవలసియున్నది. జరిగినదనిఅత్యల్పము. ఆంధ్రనిధిని బలపరచుటకు దేశీయులు ప్రార్థింపబడుచున్నారు. నివేదిక ఈ దిగువ కృతజ్ఞతతో ముగియుచున్నది:—

విద్యాసంస్థలవిషయమున జరిగినకొలదిపనియు దేశీయులయౌదార్యముయొక్క ఫలితమనియు, ముఖ్యముగా శ్రీరాజాబహదరు వేంకటరామారెడ్డి ఓ.బి.ఇ. గారి ప్రోత్సాహమును, సహాయమును, నివేదికాకాలమున అమూల్యముగ నుండెననియు, ఆంధ్రోద్యమప్రచారమునకు రాష్ట్రమున నొకటేయగు గోలకొండపత్రిక అవిశ్రాంతముగ పని చేసినదనియు, కృతజ్ఞతతో ప్రకటించుచున్నాము. ముందీయుద్యమము మరింతవ్యాప్తి జెందిన ప్రభువునకును, దేశమునకును ఉత్తమసేవ జేయుగాక!

ముగ్గురు ఆదిహిందువులు బ్రహ్మమతము స్వీకరించుట

(౪ ఇన్ఫాండారుపత్రికలో ప్రకటించినవార్త సవరణ)

శ్రీ చెరిమెల రాజయ్యగారు ఆదిహిందువుల్లో అతిరయిత్తరు కుమారు లిదివరకే బ్రహ్మమతముస్వీకరించి సుమారారేడు సంవత్సరములాయెను. పెద్దకుమారుడు వెంకటరాంగారికి కాంతబాయిని పెండ్లిచేసియిచ్చినది శంకరమ్మగారు కాంతబాయి శ్రీభాగ్యరెడ్డిగారిసొంతచెల్లెలుకాదు. మూరవ్రు ఐంధుపులు, కాంతిబాయినిరి జామనంతరము నగరుసకరాది రాజయ్యను శంకరమ్మనను భిన్నాభిప్రాయములుకలిగి ఆదిహిందు పంచాయతిసభలో పరిష్కారముకోరబడెను. రాజయ్యగారు పంచాయితీసభను తిరస్కరించి సభవారిచేత బహిష్కరింపబడెను. శ్రీధర్మవీర వామనరాయకుగారివద్ద ఆక్షేప చేయబడెను. శ్రీవారుసభవారిచర్యలనుపరిశీలించి రాజయ్యగారి చర్యలనుఖండించి పరస్పరసమాధానముతో నుండనియుండవలెంచెను. బహిష్కారమునుండిబహాలు గావించుటకు శ్రీవారి అధ్యక్షతమున నివేదకవర్గనిష్కార్చకాలలో నాయకులసమావేశము జరిగెను. రాజయ్యగారు సభకు రాజాలనని నిరాకరించిరి. ఇది మొదటిరంగము.

ఇక వెంకటరాంగారు రూ. ౨౦౦౦ ఖరీదుగలనగలు భాగ్యరెడ్డిగారికిచ్చినాను అవి నాకుయిప్పించవలయునని ఓక కాగితముసృష్టించి బ్రహ్మసమాజములో దాకలుచేసెను అ కృత్రిమపు కాగితముసృష్టించినట్లుగ్రహించి దరఖాస్తును బుట్టదాఖలుచేసిరి. తదనంతరం సికింద్రాబాదు సివిల్కోర్టులో శంకరమ్మపైనగలకొరకు దావా దాకలుచేయబడెను. సుమారు ౨ సం. కేసు విచారణజరిగినానంతరం కోర్టువారు కేసుకొట్టివేసి కోర్టుఖర్చులుమజరా రూ. ౨౦౦ వెంకట్రాం నుండి శంకరమ్మకుయిప్పించిరి. ఇదిరెండవరంగము.

ఇకమూడవరంగము ప్రకటించి సోదరుని మనస్సునొప్పించవలసినంతమాత్రమిష్టములేదు. శ్రీ. చె. రాజయ్యగారు జాత్యభిమానముగలవ్యక్తి హాస్యులు అయిదారుసం.క్రిందట జరిగినపంచాయితి న్యాయముకొరకు యిప్పుడు విసుగుజెంది బ్రహ్మమతముస్వీకరించినారనుటది నమ్మదగినదికాదు. కారణము నేనెరిగియుండుటను, తానుఅదిహిందువుమాయుల్లుబ్రహ్మలుగా నుండుటకిష్టములేక కొడుకుల తాము బ్రహ్మమతముస్వీకరించియుండును. స్వార్థముకొరకు బహ్మసమాజములో చేరినారిని తత్కమిటీసభ్యులు దీక్షనిమ్మనందుకంతమాత్రమిష్టపడను.

ఇట్లు
ఆదిహిందు సంఘ యితిపతి సెక్రటరీ
[illegible] ఆర్. సీతారాం

గోలకొండ గ్రంథాలయము

గ్రంథ సమాలోచనము

కౌశికసూత్రి. కృష్ణు. వి. రామసుబ్బారాయుడుగారు బి. ఏ. వి. వేంకటనారాయణగారు సోదరకవులు వ్రాసిన కవితాసంకలనము. కొల్లాపురము [సంస్థానము] మహబూబునగరుజిల్లా. వెల తెలుపలేదు. దొరకు స్థలము కవులవద్ద. పుటలు [illegible]. క్రౌను సైజు. గ్లేజు కాగితము.

ఇదిపద్యాత్మకము. భక్తిప్రధానము. రామసుబ్బారాయుడుగారిదే హెచ్చుగానిందు రచనకనబడుచున్నది. ఉపోద్ఘాతము విపులముగా చక్కగా శేషాద్రిరమణకవులచే వ్రాయబడినది. చెప్పదగినవంతయు నుపోద్ఘాతమందే చెప్పబడినది. అదిమించివిమర్శనము.

కవితాధార మేముపలుమారు చూచి యానందించినదే. శ్రోత్రప్రియము. సులభశైలి. మనోహరప్రసన్న భావములు. అదినుండతుదవరకు భక్తి ప్రకటీకృతము. కవులయింటివచ్చుటలు కొంతవరకు తెలుపుకొనినారు. భార్యకు ధనకాంక్షతనకు తద్వ్యతిరేకకాంక్ష, కుదకు భార్యకు భక్తిమార్గము నచ్చచెప్పి పిల్లలపెంపుభారము విశ్వనాథునిమీద వారవేచి, తిమకన్నము పెట్టుటకు అన్నపూర్ణకు నోటీసునిచ్చి, యీదేశము నువదలి కాశిలో స్థిరముగా నుండుటకై పదేండ్లు గడువు (లిమిటేషన్) నిర్ణయించికొనినారు.

ఎట్లన —

ఉ. నిందకొనర్పరేల్లరును

నిందకొనర్పవా యీమెసిపురుషా

నిందకొనరరాత్మజాలు

నిందకొనర్పరు తక్కువారలున్

బాంధుగ విత్తమేనియును

భోగానుభవింపగ లేకటంచు నే

నంతటకేమి చెప్పవగు

నాపదమేకు దేవక్కు మొకగున్.

గీ. అన్నపూర్ణామహాదేవి యనటునుంచె

గాశిలోపల నన్నంబు కలుగనున్నె

చింతమేటికిపీనిక చిగురుబోడి

స్వాయున కామహేశుండె శరణుపదమ.

చ. ఇక పదియేండ్లలోపలనె

యేగుదమోసఖ. యంతదాకనో

శికవహింపుమెట్టులో

వివేకముదక్కి తపింపనెట్టిలో

సుకృతము గాంచగాదగిన

సూక్తులజెప్పను గాశికాపురిన్

సకలము నీక తెల్లమగు

సద్గతి నమ్ముటె తమందెడిన్.

—

ఆనందసామ్రాజ్యము. కర. ముద్దావిశ్వనాధము [కవితానమితి] ప్రకాశకులు వ్యాపకుటీరము మొంటుపాక ఎలమంచిలితాలూకా విశాఖపట్టణంజిల్లా, వెల ౨ అణాలు. కల్గాను పుటలు ౨౦. గ్లేజుకాగితము. క్రౌనుసైజు. ఇది శ్రీరామతీర్థస్వామి గారి ఉపన్యాసమునకు తెనుగుసేత. శ్రీగ్రాంధికము. వచనము. విషయము తత్త్వసంబంధము. నిజమైన ఆనందము నెరిగి విచారము చర్చింపబడినది. పాశ్చాత్యులకును మనకును గల వ్యత్యాసము సూచింపబడినది. వారిబాహ్య భౌతికము. మన ఆధ్యాత్మికము.

సౌఖ్యమనవేది అనువిషయము విమర్శింపబడినది. "శిశువునకు సౌఖ్యమంతయు తల్లికౌగిలిలోనిముడిచియున్నది." శిశువించుక పెద్దదైన బొమ్మలపై ఆనందముకలుగును. మరికొంతకాలమునకు విద్య, తర్వాతభోగములు, తర్వాత ద్రవ్యార్జనకాంక్ష. వయసులో స్త్రీకాంక్ష ఆంతటితోనాగక పుత్రకాంక్ష యిత్యాదులు వివరించి ఆత్మానంద మెట్లు పొందవలెనో సదృష్టాంతముగ నుదాహరణములతో జూపినారు. బిచ్చగాడొకడు దినము పనిచేసి నిద్రించుటవలన ఆనందము పొందెనని వార్తాపత్రికలనుండి సేకరించి చూపబడినది. గంగానది యొడ్డునగల చెట్టుపైనున్న యొకకోతి చెట్టుపైకివచ్చు వరదనుండి తనశిశువుల కాపాడుకొనుటకు తననుతాను రక్షించుకొనెను. కోతితల్లి తనప్రాణము తనపిల్లలకన్న హెచ్చని విశదమయ్యెడి.

కాని ప్రాణముకన్న హెచ్చైనదికలదు. ఒకడు కన్యకరముకు భాధనిచ్చు వ్యాధిచేపడి దుర్భరమైన వ్యధచే మృత్యువునెప్పుడు లభించునో యని తొందరపడెను.

ఇట్టివిషయములు లేచిన్న పుస్తకమందు చర్చింపబడినవి. రామతీర్థస్వామి సిద్ధులు వారి భావనాబలము పూర్వమైనది. వారిబోధలు సాధకులకు, అధికారికొరకు. ప్రకాశకులిట్టి యుద్గ్రంథములు ప్రకటించి యింకను ప్రకటించుటకు కనబడుచున్నది. వీరి యాశయము బాల్యశంసనీయము.

శ్రీమధ్వాచార్య చరిత్రము

గ్రంథకర్త మాలేమందు గాడాల వృగాజ ఎం. ఏ. వి. ఇ. డి. ప్రకాశకులు ద్వైతప్రచారిణీ గ్రంథమాల, ఇన్నీసుపేట, రాజమండ్రి. పుటలు ౧౧౨. క్రౌను సైజు. వెల ౧రూపాయి కద్దు.

ఈగ్రంథము ద్వైతమతస్థాపకులగు ఆచార్యత్రయములో నొకరగు మాధ్వమతమునకు కర్తలగు శ్రీమధ్వాచార్యులజీవితచరిత్రము. గ్రాంధికముందు సులభమైనవచనమున వ్రాయబడినది. గ్రంథకర్తచారిత్రకుడగుటచే ప్రత్యేకరణమందు తారీఖువిచ్చదు మొదట్లోనే ప్రకరణములో ఆచార్యుల కాలనిర్ణయము చేయుటలో వివిధచారిత్రకులయభిప్రాయముల ను విమర్శించి తమయభిప్రాయములో శ్రీవారిజననము (క్రీ.శ. ౧౨౩౮ విళంబిసంవత్సరమని యు, వారి అంతర్ధానము (క్రీ.శ. ౧౩౧౭ పింగళనామసంవత్సరమని) నిర్ణయించినారు. ఈగ్రంథములో ౧౩ భాగములు కలవు. ఆచార్యులజననము, బాల్యము, సన్యాసము, దిగ్విజయయాత్రలు, వారిశిష్యవిషయము వారికడప జేరి దక్షతవ్రాయబడినవి. గ్రంథోద్దేశ్యము మెచ్చదగినది. ఇంతవరకు మనలో గొప్పవారి చరిత్రలు Biographies, తమ్ముగా సంస్కృతములో ప్రాచీనులు కొన్ని వ్రాసిరి. వ్రాసినవి అద్భుతవిషయబద్ధమగుటచే పండిత గ్రామ్యమాత్రమైనవిగను, తత్త్వవిషయక యోగకృతులతోను సుభక్తజనసద్వృత్తిమోహనకారకములైన మనుస్మృతి తాతిలోక గాథా ప్రసక్తములుగను కాలనిర్ణయవ్యవధులలో భ్రాంతివిమర్శలు, చారిత్రకులు, పరిశోధకులు, నిగపల్లుపట్టివిచారపడి నిర్ణయించుకొన విమర్శనీయమైన యాపేక్షముల బహిష్కరించినవిగా నున్నవి.

మహాగ్రంథకర్త గారు కాలనిర్ణయముచేయుట యొకవిశేషము. జీవితచరిత్రము వ్రాయుటయందున్న తేట తెల్లముగా నందమును దనుపుకొనుటకనుకూలముగా వ్రాయుట యునస్మృతి వినిగింపదగినదిగా నుండుటకై సంక్షేపముగనుండుట యీపవ విశేషము.

కొందఱికి విస్మయము మాత్రము మాకు విచారకరముగా గనబడుచున్నది శ్రీఆచార్యులవారు బాల్యమునుండియే పుట్టినవాటిమండియే ప్రపంచముదిగ్భ్రాంతినొందునట్లుగా విచిత్రసాహసకార్యములను జేసెననియు సకలోద్దారకులైనారు వేదవేద్యుల అరటిపండు చేయుటకొని వారిచేతాగెనని యు. ఆ శేషమూర్తి అద్భుతమైన రీతిని యు. ఒకొక్కసారి చేయునుంచి మాయాజాలము నుంచును ఒక్కసారిగా జేయుతర్కిసనయు, యిట్లనేక మాయలేనినారు. ఇట్టియు నాథుని ఇటువంటిమత్తము కావా? ధృత లకుప ఘ్వాలేదు. ఏమి కాయుశ్యసించిన ఫలముల నేర్పరచుటలు నిశ్చయము: వాటికేమి చెప్పవను సమ్మతియును నానుండి నాకు: ఒకొక్కపుడు వేశ గ్రంథములో కార్యములు వ్రాయబడెనేపడ నేపటిచ్చి, కొన్ని అద్భుతములు చేసిరి. హిందూమతస్థాపకులేయిందు నేడే కాలముల చెప్పక సమ్మతము.

గ్రంథాంతమందు శ్రీఆచార్యుల బోధసారము ౧౦ పుటలలో వ్రాయబడినది. కానిమాయుక్త సారము యొను విపులముగా వారిసిద్ధాంతములు, వాయువుల వారిసిద్ధాంతములను నరసావతారమువారి అద్వైతమునకు నవీనమైనమో చూపినయుండిన భాగుండెడిది. కాని యుట్లనుండవే యీగ్రంథములోని దోషములను మేము చెప్పము, లోకోపకారము.

ఆంధ్రసేవా డయిరీ ౧౯౩౭

ప్రకాశకులు యం. యస్. శాస్త్రి అండుసన్సు, మేయిను రోడ్, యెలమంచిలి. విశాఖపట్టణముజిల్లా.

ఈడైయిరి రమ్యముగా తయారుచేయబడినది. క్రౌనుసైజు, గ్లేజుకాగితములు, క్యాలికో అట్ట. అట్టపయి గోల్డు ముద్ర.

డైయిరీలో సైకిలునెంబరు, టెలిఫోనునెంబరు, బ్యాంకు లెక్క పుస్తకమునెంబరు, మోటారునెంబరు మొదలగు సొంతవిషయములను వ్రాసికొనుటకును, యింటి ఖర్చులను, జననాదివిశేషములను వ్రాసికొనుటకును పుటలు ప్రత్యేకింపబడినవి. మరియు ప్రతినెలకు అయిన ఖర్చు లెక్క వ్రాసికొనుటకును, జాబితాలకును యేర్పాటున్నది. డయిరీయొక్క ఉపయోగమును చాటుటకు యీ మంచియుతాలు. డెయిరీలో గూడ నొకసన్న పెన్సిలుగలదు. అందరు కొనదగినది.

—

అనేకసంవత్సరములుగా యుండిన మహారాష్ట్ర చక్రవర్తుల చిహ్నములగు గొలుసులసాపుమాపుట సమంజసము గాదనుట కమిటీవారిమీదను కమీషనుదారిమీదను ధర్మాదాయమునకున్నవారిమీదను ప్రజలకు చాలా ద్వేషము, అసంతృప్తి ఆపాదముగా నేర్పడుచున్నది.

గద్దలూరు శేషరాజశర్మ

ఆర్గనైజరు — హిందూమహాసభ

తిరుపతి.

తిరుపతి దేవస్థాన దుర్వినియోగము

దేవస్థాన కమిటీ ప్రెసిడెంటు శ్రీ మహాంతు ప్రయాగదాసుజీ వారిమీద పిటీషన్ దాఖలు చేయుట

శ్రీమహాంతు ప్రయాగదాసుజీవారు దేవస్థానముల విచారణకర్తలుగా ట్రస్టీలుగా యుండిన కాలములో దేవస్థాన భూసొత్తులు కొన్ని మహాంతుగారి మఠమునకు చేరిపోయినవి యు. మహాంతుగారిని స్వాధీనం చేయవలసినదనికోరినను వారు స్వాధీనం చేయలేదనియు కమీషనరువారు కమిటీవారికి తెలియపరచినందున కమిటీవారు మఠం మహాంతు ప్రయాగదాసుజీగారిపై చిత్తూరుజిల్లాకోర్టులో దేవస్థానం ఆక్టు ౪౫ సెక్షను ప్రకారం పిటీషన్ దాఖలుచేసి ఆట్లువెనుకవారు ఆక్షేపణలు చేసి స్వాధీనంచేయునియెడల కోరునారియున్నయును కమిటీవారికి తెలుపవలసినదిగాకోరం తీర్మానించిరి. మరియు ౪౫ మంది మిరాశీదారులు సొత్తులు స్వాధీనం చేయలేదనియు వారిమీద నున్ను పిటీషన్ దాఖలుచేయుటకు కమీషనరుకు అనుమతియొసంగిరి. అయితే పైప్రకారం పిటీషనలు దాఖలుచేసి కడవరకూ వ్యవహారింపుటకు లక్షలకొలది రూపాయలు ద్రవ్యము కమిటీవారికి కావలసియుండును. ఉభయపార్టీలున్ను ప్రీవికౌన్సిలువరకు వ్యవహరింపగలవారై యున్నారు. ఈచెప్పినతీరరారు అనుసరించు మహాంతుగారికి నోటీసులను దేవస్థానపు కమిటీవారొసంగిరి. మహాంతుమఠంవారు శ్రీ మఠాధికారిస్వామి రఘువరదాసు బావాజీగారు మిగుల యాలోచించి ముందుగా. సొత్తులను దేవస్థానంవారికి స్వాధీనం చేయుటలేదనిన్ని, వ్యవహారించునుప్రభోవ్యవహరిన్ని జ బుపంపిరి. కమిటీవారు మహాంతుగారిపైన ఆదరిసిలకు వారిపై కోర్టులో చర్యలు దాఖలుచేసిరి. జనవరినెలలో వాయిదాలు వేయబడినవి.

ప్రాచీన మహారాష్ట్ర ప్రభు చిహ్నములను మార్చుట

తిరుమల వెంకటేశ్వరస్వామివారికి శంఖచక్రములు కదలేకవనియు అందులకుగాను ఇదివరలో మహారాష్ట్ర రాజులు అనేకసంవత్సరములకుపూర్వము శ్రీ స్వామివారికి సమర్పించిన బంగారుగొలుసులనుకరగించి శంఖచక్రముల చేయించుటకు కమిటీవారిఅనుమతిని కమీషనరువారు కోరిరి. కమిటీయిందులకు సమ్మతించినది. మీరు రాఘవాచార్యులవారు తిరుమలదేవస్థానములోని నగలను కరిగించి మరొకనగగా చేయుటగాని, రంగులు చక్రములువిరిగినట్లుగా చూడవని తెలిపి మహారాష్ట్ర ప్రభువులు సమర్పించిననగలను కరిగించకూడదని గొప్పగా ఆక్షేపించిరి. దేవస్థానములో భక్తులు స్వామివారికిసమర్పించుటకు ఇచ్చినగలతోపాటు బయానగలుకూడినున్న వెన్నియున్నాను మరి యిఖరీదు దీనాజీలు వేయబడినగలను అప్పుడప్పుడు యాలంవేయించుచున్నారనియు ఆ సొనగలతోపాటు ఖరీదుచేసినగలను ఎప్పుడైన్ను కరగించకూడదనియు ప్రజలకలిగియుండు అనాదియగు భావమునకు విరోధముగాజరుపగూడదనియు యీవిషయము భక్తులకు తెలిసినచో ఇకమీదట యివ్వదలచుకొన్నవారు ఖరీదుచేయుబడిన సామాన్యనగలతోపాటు హుండీలో వేసెదరనిన్ని బంగారుగొలుసులకు వర్తకట్టునిచో నిదవరలో జేయిమ్మకొంకోబడియుండునవన్ని కరగించకూడదనిన్ని వాదించిరి. కమీషనరుగారు యీకాలములో బంగారుకొనుటకు చాలా ద్రవ్యము ఖర్చుఅగుననియు ప్రస్తావనలోనినగలనుకొన్న సంవత్సరముగా స్వామివారికి సమర్పించుటలేదనియు వాదించిరి. ఆ ర్జితులు యిచ్చిన నగలను త్రమవద్దనలేదు యుంచుకొనుట బాగులేదని తెలిపిరి. ఆచార్యులుగారు చెప్పినది సరియైనది. లక్షలకొలది ద్రవ్యము మిక్కిలి ఖర్చుపెట్టుటలేదా యనియడిగిరి. రామలింగం శెట్టిగారు అధ్యక్షస్థానమందుండి కమీషనరువారిని చూచి ఈనగలను యిచ్చిన కాలములో వర్తకగారు రిమయిచ్చియున్నట్టుల లెక్కలవలనయేర్పడుచున్నదా? యనియడిగిరి. కమీషనరువారు వివరముల తెలుపుటకు వీలులేదనిరి. చిట్టచివరకు ఆచార్యులవారు కమిటీవారిని ఎట్టిటో కోరిరి కొని కమిటీవారునిరాకరించిరి. బంగారునుకరగిముకొనవనను చేయవచ్చునసన్ని మహారాష్ట్ర ప్రభువులు వర్తకయిచ్చినట్లు తేలలేదనిన్ని తీర్మానించిరి.

కమీషనరువారు కోరినప్రకారం మంజూరు చేయబడెను. టి. కె. టి. వీరరాఘవాచార్యులవారు యిమ్మతి తీర్మానము గావించెను. రామలింగంశెట్టి, భాషాజిరావు, హారిహరఆయ్యంగార్ గారలు మనసూతోమిగా డీటు చేసినందున తీర్మానం నెగ్గినది. ఇద్దరు తటస్థులుగానుండుటకై శ్రీమహాంతుగారుహాజరులేనందున రామలింగంశెట్టిగారు అధ్యక్షత వహించినందున మహాంతుగారుతమయభిప్రాయమును వెల్లడించియుండలేదు. కమిటీవారు మహారాష్ట్ర పభుచిహ్నమైన బంగారుగొలుసు కరగించి శంఖచక్రములను కమీషనరులు చేయించిరి.

శ్రీ బాపురావుగారి నిధనము

కాశీలో శోకసభ

గత మార్గశిర బ॥ ౫లు వీరశైవ ప్రపంచమున సుప్రసిద్ధులును, మహోపకారులును విద్వల్లోకమునకు శ్రీ బాపురావు హెూనోర్లు వకీలుగారు శివలోకమునకేగిరి. తెలిసిన శ్రేణిలో వీరశైవ సమాజమెల్ల విషాదసాగరమున మునిగినదనుటలో సందియము లేదు. అనేక సత్కార్యములను నిర్వహించి స్వపరమతీయులను బరమ్ సమాన్యులుగ [illegible] అనిత్యశరీరమును త్యజించినను శాశ్వతముగ విద్వలోకీర్తి కాయమును ప్రతిష్ఠాపించిరని మే వీరశైవులు భావించుచున్నారు. అయినను లోకసహజమైన వియోగదుఃఖమహోద్వేగము పొందవలయును కావున శ్రీ బాపురావుగారి నిధనమునకు శోకసంతప్తులగువారి [illegible] సానుభూతిని ప్రకటించుటకై మార్గశిర బ॥ [illegible] వారమున శ్రీజగద్గురు విశ్వారాధ్య మహాపీఠ జంగమవాడీమఠమందు కాశీవీరశైవ విద్యార్థిసంఘపక్షమున నొక శోకసభ జరుపబడెను.

ప్రథమము మొదటను శ్రీవాగీశలింగాచార్యులు కీర్తిశేషుల గుణగణములను గీర్తించి వారి కొంత యాకస్మిక మరణము వీరశైవ సంఘమునకు దీరని లోపము గ నిరూపించుచు శోకప్రస్తావమును బ్రకటించిరి. తరువాత గొల్లూరు శ్రీవృషభలింగశివాచార్యులు బాపురావుగారి స్వభావమును వానకీర్తిని ధర్మకార్యనిర్వహణమును [illegible] చేయుట నిర్వహించి గతసంవత్సరాదిని బాపురావుగారు తనతో కాశీలో [illegible] నిన్నను వారిని గూర్చి మనము విలపించవలసివచ్చినదని నా శోక ప్రస్తావనను బలపరచిరి. అనంతరము బెంగుళూరు శ్రీశివకుమారశాస్త్రులు, బాపురావుగారి సహవాసము [illegible] కొలదిదినములలోనే వారి యనుపమసౌజన్యమును [illegible] వారి సంపూర్ణ సహాయమువలన సంసిద్ధమైన విజ్ఞానవిభూతులు చి॥ వీరభద్రశాస్త్రిగారు ప్రణవమును గాతము [illegible] గావించుట సత్యాంతఃకరణమునకు [illegible] సకరుణముగ నుపన్యసించిరి.

పిదప పండితచిర్రెమళ్ళ వీరభద్రశాస్త్రిగారు [illegible] తత్త్వ వినా [illegible] ప్రాసంగికముగ నిట్లనిరి. శ్రీ బాపురావుదొరవారి జీవితమును గూర్చి కూర్చినయో విపులముగను [illegible] మాటాడిరి. [illegible] బాపురావుగారి తాతగారు శ్యామరావుగారి కాలమున [illegible] (జిలా వసస్థారాక్) గ్రామ [illegible] సర్వజన [illegible] [illegible] [illegible] [illegible] శ్రీ బాపురావుగారికి [illegible] [illegible] [illegible] [illegible] వీరశైవులగు [illegible] ప్రశంసను బొందిరి. సద్గుణ సమ్మేళనము బాపురావుగారు స్వల్పకాలమున నే హైదరాబాదులో విఖ్యాతులై విప్రశిష్యజనములు, సజ్జన [illegible] ఈ దీనదాదలకార్యములను [illegible] జయముతో నెరవేర్చుటయేగాక, కొందరు తక్లితలె వ్యాజ్యములు పెంచక సాధ్యమైనంతవరకు నుభయపక్షములలో సమాధానము గలిగించి విపక్షులచేతను ప్రాతులగుచుండిరి. వీరియొక్క సౌజన్యమును, కార్యానుపటిమను, ఉర్దూ పార్సీ భాషాపాండిత్యమును గాంచి పండిత బాపూరావని యధికారులు సగౌరవముగ వ్యవహరించుచుండిరి. సిగర్వశిరోమణులగు నిమ్నజాతులు ధనికులు, దరిద్రులు, బాలులు, వృద్ధులు, స్వపరమతీయులు, మున్నగువారితో బహుసౌమ్యముగను సాదరముగను వ్యవహరించుచుండిరి. దోమకొండవంటి సుప్రసిద్ధ సంస్థానికుల యాదరణతో గొప్పవకీలుగ ప్రసిద్ధికెక్కుటయేగాక శ్రీనిజాం ప్రభువుగారికృపకును పాత్రులైయుండిరి. శ్రావణనే కల్యాణ పుర[illegible]త్సవసందర్భమున హిందూమహమ్మదీయాందోళనవంటి భయప్రదస్థితిలో నిజాం ప్రభుత్వము వారు శాంతిస్థాపనార్థము బాపురావుగారిని యధికారిగ నియమించిరి.

ఇకవీరి దానశీలత యత్యద్భుతమని చెప్పవచ్చును దేహీ యన్నవానికి దైవదైవము సరియే నహీయని చెప్పలేదు వీరి సంపూర్ణసహాయముచేత బీదవిద్యార్థులనేకులు [illegible] బి ఏ చదువబడిని జీవనోపాధి సంపాదించినవారును వకీళ్లైనవారును హైదరాబాదులో గలరు. అంతియుమిాద వీరిగృహమొక్క పాఠశాల విద్యార్థులకు ఫ్రీబోర్డింగుగా నుండెనని చెప్పవచ్చును. వీరశైవులకును వీరొనర్చిన యుపకారములు సనాస్మరణీయములై యున్నవి. నాలుగు వందలు సంవత్సరముల [illegible] నట్లు నిజాం రాజ్యములోని వీరశైవులను [illegible] బాపురావుగారే నాయకులై యుండిరి. విశేషముగ పరళీపట్ట [illegible] వీరశైవ్యా వ్యాజ్యములలోను [illegible] కారణ సంస్థాన [illegible] జ్యములోను వీరు నిర్వహించిన మహాకార్యములు వీరశైవ [illegible] సమున స్వర్ణాక్షరములతో నుల్లేఖింపదగినవి. వీరి శివపూజ భక్తి యపరిమితముగనుండెను. ఇంతిగొప్పవారైనను అత్మప్రశంసను [illegible] జేసి [illegible] విశేషములు పత్రికలలో [illegible] ప్రకటింపబడలేదు. కాగా నాంధ్ర వీరశైవుల విద్యాభ్యాసాస్థైర్యమునకు గొప్పసహాయము నిచ్చుచుండెడి వారికి [illegible] అకాల మరణమువలన వీరశైవులకు తీరరాని నష్టము కలిగినది. నాకును సంవత్సరములనుండి సమస్త సహాయముల నొసంగుచుండుట చేతనే యింతవరకు నధ్యయనము సాగినది. ఇట్టి మార్మికయుతసు మహాపురుష యవసానము [illegible] వినఁగల్గినది [illegible] [illegible] చి॥ వీరభద్రశాస్త్రిగారు బాష్పనిరుద్ధకంఠులై చెప్పినది విని సభికుల కెల్లరకు మూర్తీభవించిన విషాదము ప్రత్యక్షమయ్యెను.

తరువాత శ్రీ [illegible] ధర్మాత్ములును సమాజప్రముఖులును [illegible] బాపురావుగారి అకాలనిధనమువలన చాల నష్టమయ్యెను. కీర్తిశేషుల యాత్మకు శాంతియు సుఖమును వారికుటుంబమునకు శోకనివారణమును శ్రీ [illegible] ప్రార్థించుచు [illegible] ధర్మకార్యములను [illegible] పరిపూర్ణముగ [illegible] సభముగిసెను.

ఇట్లు
ఆరాధ్యుల చంద్రశేఖరశాస్త్రి
కార్యదర్శి,
కాశీ వీరశైవ విద్యార్థిసంఘము

జీవరక్షాజ్ఞాన ప్రచారకమండలి

ఆలంపూరు కార్యక్రమము

[illegible]

[illegible] నముగూర్చి యుపన్యసించెదరు.

మండుచుండు నిప్పులో నిలచుట

ఆర్ యం ఆర్నాల్డు అనునతడు లండను సమీపమున హెూస్టన్ వాయు విమానపు స్టేషను యొక్క సూపరింటెండెంటు అతడు వాయువిమానములను కాలిపోకుండ చేయువిషయమును పరిశోధనసల్పుచు ఒకసారి ౧౨౦౦ డిగ్రీలవేడిమి గలనిప్పుకణికెలమధ్య నిలుచుండెను. ఇంతవరకు వాయువిమానము మండునప్పుడు ఆమంటలలో ప్రవేశించినవారెవరుగాని లేరు. ఆర్నాల్డు అందుకై ప్రత్యేకముగా తయారుచేయబడిన యొకవిధమైన దుస్తులను ధరించి మండుచున్న నిప్పులోకి పోయి రెండునిమిషముల కాలము అక్కడ ఉండెను. బయటికి వచ్చినతర్వాత అయనచెప్పెను. గదా (నిప్పులో వేడిగానుండెను కాని అంతబాధ కాలేదు.)

వ్రేళ్లతో శబ్దము వినుట

చెవిటివాలురు శబ్దమువినునట్లు చేయుటకు ఒకసాధనము కనిపెట్టబడినది. దీనిని లండనులో శిశువైద్యశాల డాక్టర్ సిబ్ కార్డుగారు ఉపయోగించిచూపినారు.

చెవుడుతోటి పుట్టినశిశువులు మూగవారు కూడా కావచ్చును. ఈసాధనముతో శబ్దమును చెవితోవినుటకుబదులు వ్రేళ్లకొనలతో కనుగొనవచ్చునట. యూరపులో నంతటను యిదియొక్కటే సాధనము.

శిశువులకు ఉచితముగా మద్యము

బొంబాయిలో కొన్నిరోజులక్రిందట బొంబాయి బాలురకు కొందరికి కల్లుఉచితముగా [illegible] అబాలురకు కల్లుమీాద వ్యసనము [illegible] [illegible] అంగడి తెరువబడెను [illegible] మారితో ముఙపెట్టుచున్నారు.

శ్రీరాముడు తెలుగువారి మనుమడు

తెలుగువారి ప్రాచీనత

వేకుమళ్ల రాజగోపాలరావుగారి ఉపన్యాసము

తెనాలి జనవరి ౭

చెన్నపురి క్రైస్తవకళాశాలలోని దేశభాషా విచార కాధ్యక్షులగు శ్రీయుత వేకుమళ్ల రాజగోపాలరావుగారు బి. ఏ. ఎల్. టి. గారు నిన్న సాయంత్రము తెనాలి శ్రీలాలాజపత్రాయి మెమోరియల్ క్లబ్ వారి ఆహ్వానమున మ. రా. శ్రీ కొండముది శ్రీరాములు పంతులు (వకీలు) గారి అధ్యక్షతను జరుపబడిన సభయందు తెలుగుజాతిని గురించి చాల విపులముగా యుపన్యసించిరి.

తెలుగుజాతి వన్నూరువత్సరము లు దేశాన్ని పరిపాలించినట్లు, నిదర్శనాలు, శాసనాలు గలవనియు, కర్ణాటకుడైన నన్నయభట్టు తెలుగు దేశంవచ్చి ఎగువ ఎవాసులవలెమాట్లాడబడు తెలుగుభాషను సంస్కరించి దానిని కట్టుదిట్టము చేయుటకై భారత గ్రంథమును రచించెననియు, అంతకుపూర్వం తెలుగులో గ్రంథమే లేదనియు ఒక సిద్ధాంతంగలదనియు, అది విశ్వసనీయముని తాము తలంచుటలేదనియు: బౌద్ధయుగంలో తెలుగు ప్రచారములోయున్నట్లు నిదర్శనాలు గలవనియు. సిద్ధనాగార్జునుడు స్వచ్ఛముగు తెలుగువాడేననియు, ఆకాలంలో చైనానుండి యిటకువచ్చిన ఒకరాయబారి తన చరిత్రలో అప్పుడుచట మూడు తెలుగురాజ్యాలున్నట్లు వ్రాసియున్నాడనియుఅవి ఆంధ్ర, మహాఆంధ్ర, మహాకోసల రాజ్యములనియు, దండివిరచితమగు ఒక గ్రంథములో దండికారణ్యమందు శతయోజన విస్తీర్ణముగలిగిన ఒకసరోవరము దాపున ఆంధ్రనగరమున్నట్లును, అందలి తెలుగులు వైదికాచారముల ననుసరించని హేతువుచే వృషలులైనట్లును వ్రాసియున్నాడనియు, భారతకాలంలో తెలుగుజాతి యున్నట్లు సంస్కృత భారతంలో గలదనియు, రామాయణకాలంలోకూడా తెలుగుజాతిగలదనియు. రాముడు తెలుగువారి మనుమడేననియు, ఎట్లన రాముని తల్లియగు కౌసల్య కోసలరాజు కుమార్తెయేయనియు, కోసల మనుపేరు అయోధ్యకుకూడా కలదుగాని ఆరాజకుమారునకు ఆరాజుకుమార్తెనే యిచ్చినచో వావి వరసలులేక సవ్యముగా నుండదు గాన తప్పక ఆకోసలము వేరొకటై యుండవలయుననియు, కావున భరతఖండమందు వేరొకకోసలము తెలుగులచే పాలింపబడిన మహాకోసలము గాక వేరొకటి యుండియుండదనియు, సాంస్కృతికొవ్యులు యీదేశమునకు వచ్చిన ప్రథమదశలో తెలుగులకు వారికి ఘోరయుద్ధము జరిగినట్లు తెలియుచున్నదనియు; వేదశాస్త్రములలోకూడ తెలుగుజాతి అనాదికాలమైనదని తెలిపుతే యు నిదర్శనము లున్నవనియు, తెలుగు యిటనుండి పూర్వంలో వలసపోయి ఆయా తావులందు స్థిరనివాసము లేర్పరచుకొని యుండిరనియు, సాంస్కృతికొవ్యులు వచ్చినపిమ్మట తెలుగుల ఆచారములందు సాంకర్యము కలిగినను, యీనాటికికూడ నేపాళ పంజాబు బెంగాల్, నాగపూర్ మొదలగు దేశములందు నివసించుచున్న కొన్నిశాఖలవారు తామది తెలంగాణా భయని చెప్పకొనుచునే యున్నారనియు. కాని వారికి తెలుగుభాష రాదనియు, ఆచారములలో కొన్ని పూర్వసాంప్రదాయము ననుసరించివడచుచున్నారనియు, మొదలగుపలువిధ హృదయంగమములైన ఉపన్యాసముతో ఒకగంటకుపైగా పెలవిచ్చి ముగించుచుండగా అధ్యక్షులు యింతకు మాసిద్ధాంత తెలుగులు ఆంధ్రులు ఒకటేనా? కాదా? యని ప్రశ్నించిరి. అందులకువారు ఆంధ్రులు తెలుగువారిలో ఒకశాఖ యని సమాధానమిచ్చిరి.

(ఆంధ్రపత్రిక)

జమీందార్లకు రైతులకు విభేదము కూడదు

గ్రామ పరిశ్రమల విషయమై మహాత్ముని వైఖరి

ఢిల్లీ, జనవరి ౧౦

మధ్యాహ్నమునుండియు సాయంత్రము ప్రార్థనసమయమువరకు యెడతెగక ప్రజలువచ్చి మహాత్మునిదర్శించుటచేత మహాత్మునికి తీరికయేమియు లేకుండెను. అదిగిసోషలిస్టులు మహాత్మునిసందర్శించి గ్రామపరిశ్రమసంఘము యెడల తమకై ఉండిన అభిప్రాయములు చెప్పిరి. [illegible] యున్న తరతులెతను మొదటనుండి [illegible] జమీందారులఅక్రమములలోంగవలదని తెర ప్రచారముగా నింపవలెననియు వారుచెప్పిరని తెలియుచున్నది. యీయభిప్రాయముగాంధి గారికినచ్చలేదు. ఇరుపక్షములవారికిని అనుకూలభావము కలుగచేయవలయునని ఆయనచెప్పెను. చీలిక మరప్పింపవలెను. ప్రస్తుతకార్యక్రమము జయప్రదముగా జరుగవలసినచో జమీందారులసామర్థ్యమును పోగొట్టుకొనరాదు, ఆకస్మాత్తుగా సంపూర్ణమార్పు కలుగచేయుట తగదనియు, అట్టిమార్పుచేయుటకు సమయము దరిమిలాను రావచ్చుననియు ఆయనచెప్పెను. ఒక్కసారి ప్రస్తుతస్థితిగతులను మార్చవలెనుచో జమీందారులుమూడవపార్టీవారి శరణుజొచ్చుటతటస్థించవచ్చునని ఆయనచెప్పెను.

గ్రామపరిశ్రమల సంఘముపై ప్రభుత్వానుమానము

మహాత్ముని సమాధానము

ఢిల్లీ; జనవరి ౧౦:—

మహాత్ముడు అఖిలభారత పరిశ్రమల సంఘమును స్థాపించినతరువాత ప్రభుత్వమువారుగూడ గ్రామ పునరుద్ధరణము నందు యెక్కువశ్రద్ధగొనుచుండిరని అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి మహాత్మునికి తెలుపగా „నేను చేయదలచినపనిని ప్రభుత్వమువారుచేయుచో నాకుపరమసంతోషము కలుగును” అని మహాత్ముడుచెప్పెను. ప్రభుత్వమువారు తనకుసహాయముచేయుచో తానుఆశ్చర్యకరములగు ఫలితముల చూపగలుగుదునని ఆయనచెప్పెను. కాని ప్రభుత్వమువారుచేయుసహాయము సరియైనభావముతోచేయవలెను. అనగా తన కార్యక్రమత్వము ను ప్రభుత్వమువారు గ్రహించవలెను. గ్రామపునరుద్ధరణవిధానమును బొంబాయి కాంగ్రెసుమహాసభవారు నిర్మాణ కార్యక్రమములో నొకభాగముగానంగీకరించినను ఈభావముక్రొత్తదికాదని గాంధిగారుచెప్పిరి. గత ౨౦ మాసములనుండి తాను ప్రజలతో దానివిషయమై ప్రస్తావించుచుండెను

చేరాట్నముయొక్క మహిమలు

చేరాట్నముయొక్క శక్తి మహామహిమలను మహాత్ముడు ప్రస్తుతించెను. ఇటీవల మాంఛెస్టరునుండివచ్చిన నడుకువాటొకడు దానిపరీక్షించి దానిప్రభావము నంగీకరించెనని ఆయనచెప్పెను. ఒకానొకసమయమున ౧౦౦ గజములకంటె యెక్కువనూలునిర్మించలేని చేరాట్నము యిప్పుడు ౪౦౦ గజములిచ్చుచుండెనని ఆయనచెప్పెను. ఇదిచాలవిచిత్రమని ఆయనచెప్పెను. తెలివితేటలతో దానినుపయోగించుచో స్థితిగతులు యెంతేనిమారునని ఆయనచెప్పెను.

గ్రామపరిశ్రమ సంఘమునకును రాజకీయములకును సంబంధములేదని గాంధిగారుచెప్పిరి. ఢిల్లీలో మహాత్ముడు చేయగలిగినపనివిషయమై యడుగగా ప్రస్తుతముతాను విషయజాలమునుమాత్రమే సమకూర్చుచుంటిననియు తనగమనము మందముగానుండెననియుచెప్పెను. తనప్రయత్నముయొక్క ప్రభావమును మహాత్ముడుచూడగోరెను, అఖిలభారత చరఖాసంఘము ౧౩౦,౦౦౦ ప్రజలలో ౧౫కోట్లరూపాయలు పంచిపెట్టియుండెను. వీరిలో ౧౨౦,౦౦౦ మంది వడుకువారు ౨౦ వేలమంది చాకలివారు తక్కినవారు నేతగాండ్రు. గ్రామములక్షేమమునకై యుద్దేశింపబడిన పరిశ్రమలు యంత్రములమీద తయారుచేయబడిన వస్తువులతో నెంచుకుపోటీ చేయగూడదో తనకుతోచుటలేదని ఆయనచెప్పెను. కాని గ్రామములో తయారుచేయబడునదంతయు గ్రామస్థుల యుపయోగమునకుమాత్రమే యుద్దేశింపబడినదిగానుండవలెను. విదేశములలోగూడ నీపద్ధతి లాభదాయకమని గమనింపబడెను. భారతదేశములో దానినవలంబించినచో చాలమేలుకలుగును. అదికముగామాత్రమేగాక యితరవిధములకూడ యిది అత్యంతప్రయోజనకారియగునని ఆయన చెప్పెను.

దంపుడుబియ్యము, తెలుగళ్లలో విసరినపిండి గానుగాడితీసిన బెల్లములయందు ప్రాణశక్తులు యెక్కువగా నున్నవని మహాత్ముడుచెప్పెను. యంత్రములమీదుగా తయారైన బియ్యము యిత్యాదులయందు ఆశక్తులులేవని ఆయనచెప్పెను.

[అ. ప్రె]

—

భక్తికి ఊర్ధ్వపుండ్రాదు లావశ్యకములా?

భక్తి యనగేమి? యనిప్రతివారికి సందేహముకలుగవచ్చును: సాధారణముగా భక్తియనుమాటకుఅర్థము „పెద్దలయెడల పిన్నలుకనబరచుగౌరవము, విశ్వాసము” అని చెప్పవచ్చును. కానియింతియేకాదు. మనముఅప్పుడప్పుడు భక్తులమని చెప్పుకొనుచు వచ్చువారినిచూచుచున్నాము. వారిమెడలో రుద్రాక్షలు, తావళములు, నొసటవిభూతి, కుంకుమబొట్లు, చేతులందు తావళములు, తలమీదజడలు, మొదలగునవిచూచుచున్నాము. ఇవిఅన్నియుభక్తికి ప్రధానములాయని శంకకలుగవచ్చును. కన్నులకి కొలిమిలతిత్తులులేనిదే పనిజరుగదు. కమ్మరికిబంకమన్ను సాగేలేనిదేపనిజరుగదు. లేఖకునికిలేఖిని యవసరము భటునికి కత్తులుకటారులవసరము. సంసారికిఇల్లుఅవసరము. ఈ విధముగనే భక్తునకువిభూతి, కుంకుమబొట్లు, జపమాలలు, జడలు, అవసరమా? నిజమైనభక్తునికి యివి అవసరములేదు. పరమభక్తాగ్రేసరులని పేరుగాంచిన ప్రహ్లాదునకు, విభీషణునకు, అంజనేయునకు, శబరికి, అర్జునునకు, ద్రౌపది మొదలగువారికి యివియున్నవా? ఇవి బాహ్యాడంబరములేకాని నిజమైనభక్తులకు యివియవసరమేమియు కనబడదు.

భక్తుడనగెట్టివాడు? ఎవడు సర్వప్రాణులందు ద్వేషములేక స్నేహము, దయగలవాడై, మమకారాహంకారములనువీడి, సుఖదుఃఖముల సమానముగా భావించు, ఓర్పు, నిత్యసంతోషముగలిగి సదాధ్యానముచేయుచు నిశ్చలమనస్సులో పరమాత్మునియందే తనబుద్ధినంతయు లగ్నముచేయుదురో వారేనిజమైనభక్తులు ఎవరుసంతోషమునకు దుఃఖమునకు, ఆశకు, శుభాశుభములకు అతీతులై పరమాత్మునియందే నమ్మకముగలిగి యుందురో వారుభక్తులు. ఎవరుశత్రులందు, మిత్రులందును, మానావమానములందును, సుఖదుఃఖములందు సమానులై దొరకినదానితో సంతోషించువారలై మౌనవ్రతులై ఏకాంతవాసాసక్తులై నిశ్చలమైనబుద్ధితో సేవింతురో వారేనాభక్తులు. భక్తునకిన్ని గుణములుండవలెనని శ్రీకృష్ణభగవాను డర్జునునితో జెప్పెను. ఇవియేప్రధానములుగాని బాహ్యాడంబరములుప్రధానములుకావని బాగుగా తెలియుచున్నవి.

మనము బాహ్యాడంబరములవలన మోసపోవుచున్నాము. నిజమును తెలిసికొనలేకున్నాము. నిజమైనభక్తునకు ఈ వేషభాషలతో నవసరములేదు. నిప్పునుగప్పినవిప్పువలెనే యుండును ఇంగ్లీషులో (The Best Servent does his worth unseen) దీనియర్థము. మంచినౌకరు ఇతరులకు తెలియకుండగనే తనపనినినిర్వహించును. అలాగునే నిజమైనభక్తుడు తెలియబడును.

—

వ్యవసాయకుల ఋణబాధ విచారణ సంఘము

తిరువాన్కూరు ప్రభుత్వమువారు నియమించుట

త్రివేండ్రమ్; జనవరి ౧౦

తిరువాన్కూరులో వ్యవసాయకుల ఋణబాధ విషయమై విచారణ గావించుటకు ప్రభుత్వమువారు ఒక సంఘమును నియమింపనిశ్చయించిరి. సంస్థానములో వ్యవసాయకుల స్థితి తెలుపుటమాత్రమేగాక, బ్రిటీషుఇండియాలోను, యితర రాష్ట్రములోను ఋణబాధను బాపుటకు ఆయాప్రభుత్వములవారవలంబించుచున్న పద్ధతులను సంఘమువారువిచారించి తెలుపుదురు. ఇటీవల అనేకకారులు ప్రభుత్వమువారికిపంపిన విజ్ఞాపనములోని సూచనలనుగూడ విచారణ సంఘమువారు పరీక్షించెదరు. ఈసంఘమునకు ల్యాండ్ రెవిన్యూ అండ్ ఇన్ కంటాక్సుకమిషనరు అధ్యక్షులుగా నుందురు. ౩ ఉద్యోగియులును, ౨ అధికారేతరులును సభ్యులుగా నుందురు. సంఘమువారు ౩ మాసములలో [illegible] ప్రభుత్వమునకర్పింపవలెను

—

జటప్రోలు సంస్థానము

మహారాణీగారి పాలనము

ఈసంస్థానము భాసించుచుండు మహారాజరాజశ్రీ శ్రీమతి. మహారాణీ వెంకటరత్నాంబగారి పరిపాలనము పురుషపరిపాలనమునకన్న మిన్నయయి యసదృశమయిన ఖ్యాతిగడించియున్నది. వీరిదయ అపారము. వీరి సుగుణము లమూల్యములు. వీరివదాన్యత యసదృశము. వీరిప్రజాభిమానమత్యంతశ్లాఘనీయము. వీరుసర్వకాలసర్వావస్థలయందును ప్రజాహితాచరణ మహామంత్ర ధ్యానపరాయణులయియుందురు. కొన్నివేల గృహములు లేనివారికి పక్కా గృహములు కట్టించి యిచ్చియున్నారు. చిన్నచిన్నకమతములు లేకయున్నందువారికి భూములనిచ్చి వారియభివృద్ధికయి తక్కావిసహాయము నియమించియున్నారు. ప్రజలయొక్క విద్యాభివృద్ధికయి తమరాజధానిలో నొకపాఠశాలను స్థాపించుటయేగాక పల్లెటూళ్ళయందును నచ్చటచ్చట పాఠశాలల స్థాపించియున్నారు! ఇటీవల స్వరాజధానిలో నొకబాలికా పాఠశాలను సైతము నెలకొల్పియున్నారు. ఇచట బాలికాబాలకుల విద్యావిధానములు మిక్కిలి ప్రశస్తముగానున్నవి. ఈసంస్థానములో బీదలకొరకు యన్నసత్రమును సంస్థాపించియున్నారు. అంధులు కుంటి గుడ్డి మున్నగువారికి నిరంతరమన్నవస్త్రదానము చేయబడుచున్నది. ఇటీవల ఈమహారాణీగారు తమయుదారబుద్ధితో నిచటనొక సంస్కృత పాఠశాలను నెలకొల్పవలయునని ప్రయత్నములు జరుపుచున్నట్లు తెలియుచున్నది. పూర్వమీ రాజస్థానమందలి ప్రజలు పలువిధములగు శ్రమపడుచుండిరి. వీరి ప్రజాక్షేమమును గమనించి నీటిజలయంత్రముల స్థాపించి విద్యుద్దీపముల నెలకొల్పి ప్రజలకానందమునిచ్చి కీర్తిపాత్రులయియున్నారు. ఇచట రెండు వైద్యశాలలుగూడ స్థాపించియున్నారు. వీటియందు సంతతము ధర్మార్థము రోగులు చికిత్సింపబడుచుందురు. ఇచటి ప్రజలకెట్టి కొరతయు నగుపడుటలేదు. ఇచట నున్నతోద్యోగులయి వెలయుచుండు మ. రా. రా. శ్రీ దూర్జటిగారును; మహా [illegible] సాహెబుగారును నత్యున్నతస్థానము గలిగి ప్రజాహితైషులై సంస్థానాభ్యున్నతికొఱకు పాటుపడుచున్నారు. ఈప్రాంతమునట్టిపరిపాలన మెందును గాన్పింపదు.

ఔదార్యము

ఎట్టి నూతనాచారముగాని నూతనధర్మముగాని ఈసంస్థానములో మున్నెన్నడును లేకుండినదని వ్రాయుట కెంతయు సాహసించుచున్నాము. రెండుసంవత్సరములనుండి ప్రపంచమున నార్థికస్థితి మందగించినది మొదలుకొని ఈ రాణీగారు దయామయులయి రైతులకు పన్నులో రూ ౧౪౦ ౦-౪-౦ — ౦-౩-౦ — మాఫీచేసియుండిరి. ఇట్లే యీసంవత్సరము సైతము రైతులవిన్నపము విని గ్రహించి భూములపన్నులో రూపాయికి ౦-౨-౦ మాఫీ చేసినట్లు తెలియుచున్నది. ఈప్రాంతములోనే సంస్థానమునందును పూర్వము నియమితమయిన మాఫీ చిక్కకుండునట్లుండగా ఈసంవత్సరము మాఫీయనుమాటగూడ వినబడుటలేదు. [illegible] యందుండు ప్రజలనాకు. సృష్టికర్త [illegible] సంస్థానమున నెలకొల్పియుండవలెనని పలువిధముల క్షేమ [illegible]. ఈపైపరిపాలనావిధానమును [illegible] జన్మింపగా

శ్లో. "ప్రజానాంవినయాధానా ద్రక్షణాద్భరణాదపి
సపితా పితరస్తాసాం కేవలం జన్మహేతవః"

అనువిషయము మామహారాణీగారియందే సమన్వయించునని నొక్కి వక్కాణించుటకు సందియము లేదని విశ్వసించుచున్నాము.

దేవబ్రాహ్మణ వృత్తులు

ఈరాణీగారు దేవబ్రాహ్మణవృత్తులను మిక్కిలి భయభక్తులతో గాపాడుచున్నారు. ఒకయినామదారుడు దైవాధీనుడయి కాలధర్మము నొందినచో సంతతికిగాని జ్ఞాతులకుగాని యివ్వవలసివచ్చినపుడు ఇతర స్థలములయందువలె నేదియోయొక నెపమిడి గుంజుకొనుటయనునది గాక శాస్త్రానుసార మేదియోయొక [illegible] గల్పించియిచ్చుచు మహాసుకృతమున కొడిగట్టుచున్నారు.

దాన దీక్ష

పండిత గాయకకవి ప్రముఖులు గాని ధర్మకార్యనిర్వాహకులు గాని యీసంస్థానమునకువచ్చి యీరాణీమతిగారికి విజ్ఞాపనపత్రము నంపుకొని వీరిసహాయము గోరినచో రఘుమహారాజువలె "[illegible]" అనితలంచివారివారి పాండిత్యకార్యగౌరవముల నెరింగి యథోచితముగా వారిని సత్కరించుచున్నారు. వీరియందిట్టిసుగుణములు వేలకొలది యున్నవి. వీరిచరిత్రము పరిపాలనావిధానములు వెల్లడింపగనివారలు [illegible] న్నది. మహా[illegible] సౌఖ్యములు గడుపాదృష్టితో [illegible] గాక

ఈగజ్యాలమహారాణీగారికి [illegible] ఆయురారోగ్యముల నిచ్చి సంతతము రక్షించుగాక.

ఇట్లు
తెల్కపల్లి రామచంద్రశాస్త్రి
(అభినవ కాళిదాస)
వాఙ్మయవిలాసనిలయము
రాజాపురము
భా. సం. మా. బ. ౩ ౧

సంస్థాన రాజకీయములు వేఱు

బ్రిటిషిండియా రాజకీయములు వేరు

వల్లభాయి పటేలుగారి అభిప్రాయము

అహమ్మదాబాదు; జనవరి ౯:—

బ్రిటిషు ఇండియాకును సంస్థానములకును భేదములేదనియే తనయభిప్రాయమైనను రెండు విభాగములలోను అవలంబింపదగిన రాజకీయపద్ధతులు మాత్రము వేరని బరోడాలో నుపన్యసించుచు సర్దార్ వల్లభాయిపటేలుగారు చెప్పిరి. బార్డోలిలో ప్రారంభింపబడియుండిన పన్నులనిరాకరణ విధానము బరోడా సంస్థానమునందు మరియొకసారి ప్రారంభింపబడుచో జయముకలుగదని ఆయన చెప్పెను. కొన్ని హద్దులలో సంస్థానములవారితో సహకారము సలుపుటవలన తమ యాశయములు సఫలమగునని ఆయన చెప్పెను. సంస్థానములవారితో సంఘర్షణ ఎదుటకెట్టి సరియైనది గాదు. బ్రిటిషు ఇండియావారికి స్వాతంత్ర్యము లభించినచో ఫలితము [illegible] కననగునని ఆయన చెప్పెను.

శ్రీయుత వల్లభాయి పటేలుగారు బరోడా ప్రవేశించినప్పుడు "పెట్టుబడిదారుల యభిమానియగు వల్లభాయిగారూ మరలి వెళ్లుడు" అని కేకలు వేయబడెను. ఈయర్థమును ప్రతిపాదించుచు వ్రాయబడిన కరపత్రములు, ప్రకటనలు నగరములో పంచిపెట్టబడెను. తన యుపన్యాసములో సర్దారు వల్లభాయిగారు సోషలిస్టులను విమర్శించెను.

అమెరికాలో భారతీయులపై దుష్ప్రచారము

ఫిలిములుతీయువారి పక్షపాతము

(యు. ప్రెస్)

బొంబాయి; జనవరి ౯:—

ఇండియాస్పీక్సు అను ఫిల్ముద్వారా అమెరికాలో భారతీయులకు వ్యతిరేకముగా యెట్లు ప్రచారము చేయబడుచున్నదో బొంబాయి సెంటినెల్ పత్రికలో ప్రచురింపబడిన వ్యాసమువలన తెలియుచున్నది. ఈఫిల్ము అసత్యములతో నిండినదనియు భారతీయులకు అవమానకరముగా నున్నదనియు అమెరికాదేశమునందలి [illegible] డా. మేనెక్ అంక్లేసేరియా అను వైద్యుడు ఉత్తరములు వ్రాసియుండెను. ఆయుత్తరములు బొంబాయి సెంటినెల్ పత్రికలో ప్రకటింపబడినవి. డా. అంక్లేసేరియాగారు అమెరికా సంయుక్తరాష్ట్రములలో ౧౫ సంవత్సరములు ఉండిరి. వీరు ఇండియాస్పీక్సు అను ఫిల్ములో తెలుపబడిన విషయములు కల్పితములనియు, అసత్యములనియు, ఘోరములనియు తెలుపుచున్నారు. నిజమైన విషయములను మరుగుపరచి ఈదేశమునకెంతో [illegible] విషయములకై [illegible] హాస్యప్రాయముగ [illegible] వ్రాయుచున్నారు. మేయోగారు వ్రాసిన "మదర్ ఇండియా" కంటె ఈఫిల్మువలన కలుగు ఫలితము చాల అపకారకమని [illegible] దానిని తొలగించుటకు భారతీయులు ప్రయత్నింపవలెనని యమెరికాయందలి భారతీయులు హెచ్చరించుచున్నారు.

గ్రామోద్ధరణకై బ్రాడ్ కాస్టువిధానము

క్రొత్తఢిల్లీ; జనవరి ౭:—

గ్రామోద్ధరణకు బ్రాడ్‌కాస్టింగు విధానము ఉపయోగపడవలయునని భారత [illegible] శ్రేయప్రసంగము సలహా నిచ్చెను. దానిననుసరించి వాయవ్యపు సరిహద్దు రాష్ట్రముయొక్క ప్రభుత్వము పెషావరు గ్రామోద్ధరణ బ్రాడ్‌కాస్టింగు విధానమును ప్రారంభింపగలదు. ప్రారంభోత్సవము [illegible] వారములలో జరుగగలదని నమ్మబడుచున్నది.

భారతపరిస్థితులనుగూర్చి సుభాసుచంద్రబోసుగారు

బొంబాయి, జనవరి 10:—

ప్రస్తుత రాజకీయపరిస్థితులనుగూర్చి యడుగగా బోసుగారు యిట్లు తెలిపిరి:—

"నేను ఇటీవలి పరిస్థితులమార్పులను యెరుగనందున స్పష్టముగ యెట్టిఅభిప్రాయమును ప్రకటింపజాలను. ప్రస్తుతము రాజకీయరంగము స్తబ్ధముగ నున్నదనుట నిశ్చయము. తాము ప్రజలకుత్సాహము చేకూర్చి కాపాడుటయే ముఖ్యకర్తవ్యము. తెరువు [illegible] మేమన ఒకరితరువాత నొకరు రాజకీయనాయకులను గోల్పోవుచున్నాము. ఇటీవల చనిపోయిన ఎం. వి. అభయంకరుగారు "నాగపూరు సింహము"ని నేను భావించుచున్నట్టులవారు. వారిని గోల్పోవుట భారతప్రజాహితోద్యమమునకు తీరని నష్టము."

కాంగ్రెసువారు శాసనసభలో ప్రవేశించుటగూర్చి యడుగ నిట్లు చెప్పిరి.

శాసనసభలద్వారానే స్వరాజ్యము దరిచేరగలదను భ్రమలో మునిగిపోకుండ శ్రద్ధవహింపవలెను. ప్రజలతోడ్పాటు, సహకారమున్నప్పుడే శాసనసభయందలి ఆందోళన యేమాత్రమైన ఫలించును. మనము పూర్తిగ శాసనసభలోని విమర్శనల మునిగిపోకుండ శ్రద్ధవహింపవలెను.

సాంఘిక పరిష్కార విషయమును గూర్చి యిట్లు తెలిపిరి.

జాతీయతామాత్రములపై నాధారపడు సత్యముగానే నేను నమ్మెదను. జాతీయతాభావము విడిచిన సత్యము [illegible] దేశమునకు లాభింపదు. ప్రధాని యొసంగిన సాంఘిక పరిష్కారమునకు నేను ప్రతికూలుడను. అది ఇండియాయందు విషదాయకమే. ఏమతమునకు సంబంధించినవారెయినను సరే దుష్టమగు యీసాంఘిక పరిష్కారమునకు తన అంతరాత్మయందైనా ప్రతికూలముగనుండని భారతీయుడుండడని నాయభిప్రాయము. ఈపరిష్కారము ననుసరించి నిర్మింపబడు జాతీయభావము బీటలువారి ముక్కముక్కలగును.

అఖిలపక్ష సమావేశము

అఖిలపక్షసమావేశవిషయమై తన యభిప్రాయము తెలుపుమనియడుగగా, బోసుగారిట్లు చెప్పిరి.

అఖిలపక్షసమావేశములో నాకునమ్మకము లేదు. [illegible] కాంగ్రెసువారు మితవాదులను [illegible] సాయము చేయగా రౌండుటేబిలుసభ సమావేశపరతురని ప్రకటన వెలువడినగనే మితవాదులు కాంగ్రెసువారిని [illegible]. కావున అందునకు [illegible] ఏమియు ముఖ్యము లేదు. అఖిలపక్షసమావేశమువలన ప్రయోజనము [illegible] కాంగ్రెసువారిని [illegible] వారితో చేరకుండుటయే [illegible]. భారతస్వాతంత్ర్యమునకై పోరాడువారె భారత [illegible] తయారుచేయవలెను.

కాంగ్రెసునుండి మహాత్ముని నిష్క్రమణము

మహాత్ముని నిష్క్రమణవిషయమై యభిప్రాయమేమని యడుగగా బోసుగారిట్లు చెప్పిరి.

కాంగ్రెసు మహాసభలో నవలంబింపబడినది మహాత్ముని కార్యక్రమమే గనుక, కాంగ్రెసువర్కింగుకమిటీలోనున్నవారు మహాత్మునియనుచరులే గనుక గాంధిగారి నిష్క్రమణ [illegible] నేనెంచుచున్నాను. ఎట్టిదేశభక్తి సద్భావములున్నను కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గములో వ్యతిరేకాభిప్రాయములుగల వారికి [illegible] ఆయన చెప్పెను. కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గము కాంగ్రెసులోనందరి యభిప్రాయమును తెలుపుటలేదు. కాంగ్రెసులో నధికసంఖ్యాకుల అభిప్రాయమును మాత్రము ప్రకటించును.

అఖిలభారత [illegible] సంఘనిర్మాణమునకు బోసుగారు [illegible] తెలిపిరి.

[అ. ప్రె.]

కాంగ్రెసు ఆశయములో మార్పు

ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు నిరాకరించుట

పాట్నా జనవరి ౧౦

శాంతియుతమైనట్టియు, సత్యమైనట్టియు అన్నిసాధనములచేత అనుమాటలకుబదులు సత్యబద్ధములును శాంతియుతములును నగు అన్నిపద్ధతులచేతను అనుమాటలను కాంగ్రెసు ఆశయములో చేర్పవలెననుతీర్మానము 70-41 వోటులచే బీహారురాష్ట్రీయ కాంగ్రెసు సంఘమువారు [illegible] ఆంధ్రరాష్ట్రీయ [illegible].

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రంథములు

హిందువుల పండుగలు	1-8-0
ఉచ్ఛల విషాదనాటకము	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
జీడికంటిరామ శతకము	0-1-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
రఘునాథ	0-1-0
చారుమీానారు	0-1-0
పంచముల చరిత్ర	0-8-0
హాలీకల్దారు జంత్రి	0-2-0
కార్లు కుబూలియ్యతులు 100 కి	2-0-0
ప్రాంసరీనోట్లు	2-0-0

వలయువారు
గోలకొండపత్రికాలయము తూప్రుబజారు
హైద్రాబాదు (దక్కన్).

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారముచేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు:— "మేనేజరు గోలకొండపత్రిక" హైద్రాబాదు, అని వ్రాయుడు.

REG. No. N. 45 Reg. No. M. 218

STAMP

27

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. Rajakrishna Reddy.